ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 20 ఏప్రిల్, 2025 | పేజీలు : 06


## పిడుగుపాటుకు సుమారు 50 గొర్రెలు, మేకలు మృతి

### రైతును ఆదుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/యాదాద్రి :** శుక్రవారం కురిసిన అకాల వర్షాలకు పిడుగు పడటంతో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రేణికుంటా గ్రామంలో రైతు బండి మల్లయ్యకు చెందిన 50 మేకలు, గొర్రెలు మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరణించిన మేకలు, గొర్రెలను సందర్శించారు. అనంతరం రైతును ఓదార్చి, ధైర్యంగా ఉండాలని చెపుతూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావుకి ఫోన్ చేసి పాడిరైతు మల్లయ్యను అందుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చే సహకారం అందించాలన్నారు.

# రైతులకు నష్టం జరిగితే మాకేంటి?

### మాకు కావాల్సింది ఇసుక

### 15 ఫీట్ల లోతులో ఇసుకను తవ్వుతున్న ట్రాక్టర్ యజమానులు

### అటువైపు కన్నెత్తి చూడని మైనింగ్ అధికారులు



**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలో ప్రభుత్వ మైనింగ్ అధికారులు గుర్తించిన రెండు ఇసుక రీచ్ లు ఉన్నాయి అందులో మండలంలోని కోటికల్ గ్రామంలో ఒకటి ఉండగా మరొకటి మండల కేంద్రంలో రెండవ ఇసుక రీచ్ ను చౌటుప్పల్ రోడ్ లో తాసిల్దార్ కార్యాలయం ముందు కనకదుర్గ ఆలయం దగ్గర నుండి ఇసుక రీచ్ ను గుర్తించారు గత రెండేళ్లుగా మండల కేంద్రంలో ఉన్న ఇసుక రీచ్ నుండి మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు మాత్రమే బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు ఇసుకను ఆర్డర్లపై మండల కేంద్రంలో ఉన్న ఇసుక ట్రాక్టర్ల యజమానులు సప్లై చేస్తున్నారు. కానీ ప్రస్తుతం కొన్ని రోజులుగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా టక్టర్ యజమానులు మైనింగ్ అధికారులు గుర్తించిన ఇసుక రీచ్ లో ఎత్తకుండా చెరువు కింద ఉన్న పొలాల దగ్గర పరిమితికి మించి 10 నుంచి 15 ఫీట్ల లోతులో తమ ఇష్టానుసారంగా ఇసుక లోతులో వేసిన పొలాలకు పోయే పైపులైన్లను పగులగొట్టి మరి ఇసుకను తోడిస్తున్నారని ఇక్కడ మీకు ఇసుకను ఎత్తే పర్మిషన్ లేదని రైతులు అడ్డుకోపోతే రైతులపై ట్రాక్టర్ యజమానులు దౌర్జన్యంగా వాగ్వా దానికి దిగుతున్నారని రైతులు వాపోతున్నారు. గత కొన్ని రోజులుగా ఈ తథాంగం జరుగుతున్న తమకేమీ పట్టనట్టు మైనింగ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరును రైతులు తప్పు పడుతున్నారు.

**ఇసుక ఎత్తుతున్న ప్రదేశంలో పర్మిషన్ ఉందా...?**

మైనింగ్ అధికారులు గుర్తించినచోట ఇసుక లభించక పోవడంతో ట్రాక్టర్ యజమానులు మండల కేంద్రంలో చెరువు కట్ట కింద ఉన్న పొలాల వద్ద ఇసుకను ఎత్తుతున్నారు ఇక్కడ మైనింగ్ అధికారులు ఈ ప్రదేశంలో ఇసుక ఉందని ఎప్పుడు సర్వే చేయలేదని అయినా కూడా ట్రాక్టర్ యజమానులు తమ ఇష్టానుసారంగా పరిమితికి మించి ఇసుకను తోడేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. శనివారం పొలాల కింద ఇసుకను ఎత్తుద్దని పలువురు రైతులు వాగులోకి ట్రాక్టర్లు రాకుండా జెసిపి సహాయంతో గాతు పెట్టినప్పటికీ అదే మీ పట్టకుండా వాగులోకి చొరబడి ఇసుకను ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్లోకి లోడ్ చేయడంతో రైతులకు ట్రాక్టర్ యజమానులు కాసేపు వాగ్వాదానికి దిగారు. తమ పొలాలకు వెళ్లేందుకు దారి లేకుండా తోడేస్తున్న ఇసుక పర్మిషన్లు నిలిపివేయాలని పలువురు రైతులు కలిసి తాసిల్దార్, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.






## ఏసుక్రీస్తు త్యాగం మహోన్నతమైంది

**ప్రజాపక్షం/దేవరకొండ;** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని శనివారం దేవరకొండ పట్టణంలోని చర్చి కమాన్ వద్ద రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎంఎల్ఏ బాలునాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమతత్వం బోధించిన దయామయుడు, సిలువపై ఏస్తు క్రీస్తు త్యాగం మహోన్నతమైనదని అన్నారు. ఏస్తు క్రీస్తు త్యాగాన్ని స్మరిస్తూ క్రైస్తవ సోదర, సోదరీమణులకు అధ్యాత్మిక శాంతి కలగాలని ప్రార్థించారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి అరుణసురేష్‌గౌడ్, మాజీ ఎంపిపిలు గోవింద్, బిక్కు, ఎంపిడివో డానియల్, చైర్మన్ జాన్, పాస్టర్ వేణు, ప్రభుప్రసాద్, టైటస్ పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో 'జయ' విద్యార్థుల విజయభేరి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని విభాగాల్లో తమ కళాశాలకు చెందిన 58 మంది విద్యార్థులు జెఈఈ మెయిన్స్ అడ్వాన్స్‌లో అర్హత సాధించినట్లు తెలిపారు. గణితంలో కన్నా ఉజ్వన్ 99.996 పర్సెంటేజ్ సాధించినట్లు తెలిపారు. జి తేజశ్రీ ఆల్ ఇండియా 1622 ర్యాంకు, కె ఉజ్వన్ 2254 ర్యాంకు, వి బింధుమాధవి 2541 ర్యాంకు, సిహెచ్ హనిశ్రీ 2651 ర్యాంకు, బి శివమణి 2769 ర్యాంకు, జె మేనక 8319, డి జగదీష్ రాజు 9498 ర్యాంకు, పి ప్రేమ్ చందర్ 9863 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అధ్యాపకుల ఉత్తమ భోదనతోనే ఈ ర్యాంకులు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.









## 'అమృత్' పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/ హాలియా:** హాలియా మున్సిపాలిటీ పరిధిలో అమృత పథకం కింద మంజూరైన తాగునీటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో అమృత్ పథకం కింద చేపట్టిన తాగునీటి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇతర మున్సిపాలిటీలతో పోలిస్తే హాలియా మున్సిపాలిటీలో చేపట్టిన అమృత్ పనుల పురోగతి ఆశించినంతగా లేదని, అందువల్ల కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేయాలని ఆమె ఆదేశించారు. కాగా హాలియా మున్సిపాలిటీలో 15.20 కోట్ల రూపాయల తో చేపట్టిన తాగునీటి పనులు వివిధ స్థాయిలలో పెండింగ్ లో ఉండగా, వీటిపనులు వెంటనే చేపట్టి నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. పనులు ఆలస్యం చేసినందుకు గాను అమృత్ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ అమృత్ నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ పై ఉందన్నారు. ఒప్పందం ప్రకారం పనులు పూర్తి చేయనందుకు గాను కాంట్రాక్టర్ కు నోటీసు లు ఇవ్వాలని చెప్పారు. చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తయ్యేందుకు గాను మున్సిపల్ కమీషనర్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కాగా అమృత్ పథకం కింద హాలియా మున్సిపల్ పరిధిలో పెద్దగడిలో 200 కిలో లీటర్లు, అనుముల లో 500 కె ఎల్,హైస్కూల్ వద్ద 900 కె ఎల్ ,ఇబ్రహీం పెట్ వద్ద 300 కె ఎల్ సామర్థం కలిగిన ఈ ఎల్ ఎస్ ఆర్ (తాగు నీటి ట్యాంకు ) పనులను 15.20 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఈ ఈ సత్యనారాయణ, డి ఈ శ్రీమతి మనోహర, ఏ ఈ సురేష్, హాలియ మున్సిపల్ కమీషనర్ రామ్ దుర్గా రెడ్డి, సబ్ కాంట్రాక్టర్ సతీష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## టిడిపి బలోపేతానికి కృషి

**ప్రజాపక్షం/మునగాల:** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషిచేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బారీ లక్ష్మ య్య, చెర్వుపల్లి శ్రీను, వీరస్వామి, చెర్వుపల్లి లింగయ్య, అల్లి చిన్నరామయ్య, షేక్ అజీజ్‌మియా, వీరబోయిన శ్రీను, నారయ్య, కారంగుల పుల్లయ్య,వీరబాబు, వినోద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తృణ ధాన్యాలతో ఆరోగ్యం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తృణ ధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సామాజికవేత్త, వైద్యుడు మునీర్‌అహ్మద్ అన్నారు. శనివారం పోషణపక్షం కార్యక్రమాన్ని పట్టణంలోని బంగారుగడ్డ అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. తృణధాన్యాల్లో పోషక విలువలు ఉంటాయని రోజువారి ఆహారంలో వాటిని తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంటితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే వ్యాదులు దరి చేరవని అన్నారు. కార్యక్రమంలో బక్కయ్య, వెంకటేశ్వర్లు, మల్లీశ్వరి, కలమ్మ, కామేశ్వరి, వరమ్మ, లక్ష్మీదేవి, చాంద్‌సుల్తానా, షాహిద్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం

**ప్రజాపక్షం/చండూరు:** గర్భిణులు ,బాలింతలు పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ అన్నారు. పోషణ పక్షంలో భాగంగా శనివారం మండలంలోని బంగారిగడ్డ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద గర్భిణులు ,బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత ,రక్తహీనత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఏరుకొండ కోటి, అంగన్వాడీ టీచర్లు పార్వతమ్మ, భాగ్యలక్ష్మీ, సుహాసిని , ఏఎన్‌ఎం కిరణ్‌కుమారి, విబికె అమృత , అరుణ, ఆశలు జయమ్మ పాల్గొన్నారు.



# రోడ్డుపై చెత్త వేసినందుకు జరిమానా

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ సమీపంలోని విజయవాడవెళ్లే రోడ్డులోని పూలమొక్కల సమీపంలో కొబ్బరిబొండాలు వేసినందుకు షాపు నిర్వహకులకు వి వెంకన్నకు మున్సిపల్ అధికారులు శనివారం రూ. వెయ్యి జరిమానా విధించారు. అదే విధంగా రామలింగేశ్వర థియోటర్ స మీపంలోని కింగ్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో తనిఖీ చేసి నిల్వ ఉన్న చికెన్ పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచినందుకు రూ. 4వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ ప్రజలు రోడ్లపై చెత్తను వేయవద్దన్నారు. రెస్టారెంట్, హోటల్, బేకరి, స్వీట్ షాపుల వారు ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఇన్‌చార్జీ శానిటరి ఇన్‌స్పెక్టర్, హెల్ అసిస్టెంట్ ముస్కాపురం సురేష్, జవాన్లు కొండేటి వెంకన్న, పరశురాములు, పోతుగంటి వేణు పాల్గొన్నారు.




# అంజిరెడ్డి రివర్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మే మొదటి నుంచి స్థానిక మిర్యాలగూడలోని చర్చి రోడ్డులో గల అంజిరెడ్డి రివర్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభమవుతున్నట్లు డాక్టర్ అంజిరెడ్డి తెలిపారు. శనివారం ఆసుపత్రిలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో కిడ్నీకి సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు ఆరోగ్య శ్రీ ద్వారా అందిస్తున్నట్లు త్వరలోనే మే 1 నుంచి గుండెకు సంబందించిన అన్ని పరీక్షలు, ఆపరేషన్లు, స్టంట్ ఉచితంగా మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఒక వ్యక్తికి యాక్సిడెంట్ ద్వారా పేగులు డ్యామేజ్ అయినప్పుడు వాటిని ఆపరేషన్ చేసి సరిచేయడం జరిగిందని, ఆసుపత్రిలో సిటీ స్కాన్, డయాలసిస్, సేవలు ఉన్నాయని, ఐఎస్‌వో గుర్తింపు పొందడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైద్యులు అనిల్, రాంనాధరెడ్డి, శ్రీరామ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# కోలాహలంగా జరిగిన రన్ ఫర్ జిసస్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** శనివారం మండల కేంద్రంలో క్రిష్టియన్ సోదరులు కోలాహలంగా రన్ ఫర్ జిసస్ కార్యక్రమం నిర్వహించారు. ఏస్తు క్రీస్తు ప్రేమను, శాంతిని, ఐక్యతను ప్రతిబింబించే విధంగా ర్యాలీ కొనసాగింది. అనేక మంది పాస్టర్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మల్లేపల్లి నాలుగు కూడలలు ఏస్తు క్రీస్తు మాటలను ప్రకటించారు. మండల పరిధిలోని అన్ని సంఘాల నుండి అనేక మంది పాస్టర్లు, విశ్వాసులు ఉత్సహంగా పాల్గొన్నారు. పాటలు, ప్రార్థనలు ఏస్తు ప్రభు పేరుగల నినాదాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కోనేరు ప్రభు ప్రసాద్, ఏకుల సామేలు, దేవకుమార్, ఎలిషా, శ్యాంసన్, క్రిష్టోఫర్, అమృతం, జకరయ్య, వంశీ, ఏకుల సురేష్, కాంతమ్మ, పద్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతుల ధర్నా



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నారని శనివారం సూర్యాపేటగరిడేపల్లి రహదారి ఇమాంపేట వద్ద రైతులు సిపిఎం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి రెండు వారాలు గడుస్తున్న కాంటాలు వేయడంలో నిర్వహకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గాలిదుమారంతో కళ్లాలోని ధాన్యపురాసులను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో 270 మందికి సంబంధించిన సుమారు 60వేల బస్తాల ధాన్యం ఉందని, మిల్లుల ట్యాగింగ్, లారీల కేటాయింపు చేయకపోవడంతో కాంటాలు వేయడం ఆలస్యమవుతుందన్నారు. అనంతరం సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## ఆవిష్కార అభియాన్‌లో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ ప్రతిభా పోటీలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గుడ్లనరం శివాని ప్రథమ స్థానంలో, జూనియర్ విభాగంలో షేక్ సోని ప్రథమ స్థానం, ద్వితియ స్థానంలో మండలి హిందూలు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటారు. వీరికి డిఈవో బొల్లారం బిక్షపతి శనివారం జిల్లా కేంద్రంలో బహుమతులు ప్రధానం చేసి, అభినందించారని ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్‌రావు తెలిపారు.





## టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం అభినందనీయం – ఎమ్మెల్సీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దివంగత ప్రధానోపాధ్యాయుడు లక్పతినాయక్ ఆశయాలకు అనుగుణంగా పేద విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడ అభినందనీయమని ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పానుగోతు లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్‌లో 60 ఉన్నత పాఠశాలలకు టెస్ట్‌లు నిర్వహించగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ఇచ్చి ఉన్నత విద్య వైపు మళ్లించడం అభినందనీయమన్నారు. మాజీ ట్రైకార్ ఛైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, ఎంఈవోలు బాలాజీనాయక్, లావూరి వెంకన్న, రవినాయక్, ట్రస్ట్ ఛైర్మన్ గోపినాధ్, అజయ్, విజయ్, కుర్ర కృష్ణకాంత్, ధర్మానాయక్, దాకు, హనుము పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన




**ప్రజాపక్షం/కోదాడ:** ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుదామని కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టి కృషితో పాఠశాల ఆవరణ పరిశుభ్రత కోసం కృషి చేయడం, పాఠశాల ఆవరణలో మెడికల్ ప్లాంట్స్, ఫ్లవర్ ప్లాంట్స్, ఆకుకూరలు, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి సంరక్షణ చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు మార్కేండేయ, జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఓపెన్ స్కూల్ పరీక్షలు

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, కెఎస్ఎస్‌బిఎం బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సిసి రెడ్డి పాఠశాలలో ఓపెన్ స్కూల్ పదవ తరగతి పరీక్షలు, ఇంటర్ పరీక్షలు ఆదివారం నుండి నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. శనివారం మద్యాహ్నం బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఇన్విజిలేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షలను పకడ్భందిగా, ప్రశాంతంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మద్యాహ్నం 230 గంటల నుండి ఐదు గంటల వరకు నిర్వహిస్తారని, పరీక్షలు నేటి నుండి 26వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్‌తో పాటు ఆధార్‌కార్డు వెంట తీసుకరావాలన్నారు. ఈ సమావేశంలో ఛీఫ్ సూపరిండెంట్ రాజు, డిపార్ట్‌మెంటల్ అధికారి మార్కండేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# అమరవీరుల సంస్మరణ సభ జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చండూరు/ గట్టుప్పల** : ఈ నెల 30న గట్టుప్పల మండల కేంద్రంలోని ఎస్ వి.ఎల్ ఫంక్షన్ హాల్‌లో జరిగే అమర వీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శనివారం గట్టుప్పల లో అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ టి.గోపాల్‌రెడ్డి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం , చాపల మారయ్య, టి గోపాల్‌రెడ్డి, జేరిపోతుల దనుంజయ్యగౌడ్, బొట్ట శివ కుమార్ , కర్నాటి సుధాకర్ , అచ్చిన శ్రీను, కట్ట లింగ స్వామి, వల్లూరి శ్రీశైలం ,టేశైలం కృష్ణ, యాదగిరి ,నర్సింహ్మా, బండారు కృష్ణయ్య పాల్గొన్నారు.

# బియ్యం అందజేత



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన పల్లపు నర్సమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందగా మృతురాలి కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం, కటబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవ రుప్పల బాలయ్య, బొందయ్య పాల్గొన్నారు.

# పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** పశ్చిమబెంగాల్‌లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ అన్నారు. పశ్చిమబెంగాల్‌లో హిందువుల మీద జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్, సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి, లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు, విశ్వ హిందూ పరిషత్ భువనగిరి పట్టణ అధ్యక్షులు కంది కొండ సహదేవ్, సత్సంగ్ ప్రముఖ్ వల్లబోజు సతీష్, జూలకంటి రమణ, మండల కార్యదర్శి రెడ్డి, పోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీపథకం కింద అగర్ బత్తుల తయారీలో శిక్షణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఉపాధి హామీ పథకంలో కూలీలుగా 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలలోని అర్హత కలిగిన అభ్యర్థులకూ అర్హత, ఆసక్తి వున్న ఇతర నిరుద్యోగ అభ్యర్థులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో అగర్ బత్తుల తయారీ పై 12 రోజుల శిక్షణా కార్యక్రమం జలాల్పూర్ గ్రామంలో నిర్వహిస్తున్నారు. శిక్షణలో భాగంగా నేడు 5వ రోజు కార్యక్రమానికి డిఆర్డిఓ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి శనివారం ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ లో పని చేస్తూ 100 రోజులు పూర్తి చేసుకున్న కూలీ కుటుంబాలకు చెందిన అర్హత కలిగిన వారితో పాటు ఆసక్తి కలిగిన ఇతర అభ్యర్థులకు కూడా ఈ శిక్షణ ద్వారా స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ డెరైక్టర్




రఘుపతి మాట్లాడుతూ ఈ శిక్షణా పూర్తి అయిన అభ్యర్థులకు సర్టిఫికేట్ తో పాటు బ్యాంకులు, స్త్రీ నిధి ద్వారా రుణ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆర్.భాస్కర్, జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె.పి రాజు, ఏపీఓ కృష్ణమూర్తి, ఏపీయం నీరజ, కో ఆర్డినేటర్ శ్రీకాంత్, శిక్షకులు శంకర్ రావు, గ్రామ కార్యదర్శి రాజశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ అమృత, జే.ఆర్పి పద్మ, జలాల్పూర్, మెహర్ నగర్ మరియు భిమనపల్లి గ్రామలకు చెందిన ఉన్నతి శిక్షణా విద్యార్థ పాల్గొన్నారు.

# పౌష్టికాహారంపై గర్భిణీలకు అవగాహన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పోషణ పక్షంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని మూడవ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వరలక్ష్మీ గర్భిణిలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సామూహిక వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణిలు గుడ్లు, పాలు చేపలు, ఆకు కూరలు, కూరగాయాలను ఆహారంలో భాగంగా తీసుకున్నట్లయితే పుట్టే పిల్లలు ఆరోగ్యంగా పుడతారని అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందించే మధ్యాహ్న భోజనం, గుడ్లు, పాలు, బాలామృతంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మాణిక్యమ్మ, ఆయా నారమ్మ, గర్భిణిలు, బాలింతలు, కిషోర బాలికలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సూపర్ వైజర్ షమీమ్ మాట్లాడుతూ తల్లులు, పిల్లలు రక్తహీనతతో, పోషణ లోపాలతో, పిల్లలకు సరైన సంరక్షణ లేక వారి పెరుగుదల అభివృద్ధి లోపాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ ఉషారాణి, అంగన్‌వాడీ టీచర్ విక్టోరియా, హెల్పర్స్ సోమలక్ష్మీ , లలిత, గర్భిణిలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన




**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం, అంబేద్కర్ చిత్రపటాలను చేతులో ఉంచుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, ఎస్సి సెల్ నాయకులు రాజారత్నం, డా. వెంకన్న, ఐలయ్య, షర్ఫోద్దీన్, దశరథగుప్త తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన ఆది యాదగిరి ఇటీవల మరణించడం జరిగింది. శనివారం జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర ఆధ్వర్యంలో ఆది యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈకార్యక్రమంలో మండల కా ర్యదర్శి అనంతుల రామచంద్రయ్య, జిల్లా నాయ కులు అక్తర్ పాషా, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



# హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/మోటకొండూరు** : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆమె శనివారం మోటకొండూరు మండల కేంద్రంలో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి x రోడ్ లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు కల్లూరి రాం చంద్రా రెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మేడేను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించే మేడే వేడుకలను విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లకొండ గురువయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం జరుపుకునే పండుగ మేడే అని చెప్పారు. కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులను స్మరించుకునే రోజు మేడే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఇంజమూరి మల్లయ్య, సందీప్, కుర్రి వెంకన్న, అమరారపు శ్రీరాములు, మహేష్, వెంకటేష్, వేణు, జ్ఞానేష్ బాబు పాల్గొన్నారు.

# ఐక్య మహాసభకు నాయకులు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** చత్తీస్‌ఘడ్‌లో ఆదివాసులపై జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాస పుల్లయ్య అన్నారు. శనివారం నల్లగొండలలో నిర్వహించే ఐక్య మహాసభకు హుజూర్‌నగర్ డివిజన్ నుండి పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ హుస్సేన్, ఉబ్బపల్లి సైదులు, షెక్ సయ్యద్, అంబటి భిక్షం, రంగయ్య, షెక్ రజాక్, కోటయ్య పాల్గొన్నారు.

# సమాజ సేవలో జనచైతన్య యువజన సంఘం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** శనివారం నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చందంపేట మండలం పోలేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిభిరానికి దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్, ఎస్పి శరత్ చంద్ర పవార్, ఏఎస్పి మౌనిక తదితరులు హాజరయ్యారు. ఈ మెగా వైద్య శిభిరంలో మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన జన చైతన్య యువజన సంఘం సభ్యులు పాల్గొని తమ వంతు సేవలు అందించారు. ఆ యువకులను పోలీస్ వారు అభినందించారు. యువజన సంఘం సభ్యులు ఫయాజ్, శంకర్, నర్సింహా, మహేష్, శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.





## అరుణాదేవి మృతి బాధాకరం

ప్రజాపక్షం/డిండి; డిండి పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్‌రావు తల్లి మాధవరం అరుణాదేవి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం అరుణాదేవి పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, విద్యార్థి నాయకులు అశోక్, మండల కార్యదర్శి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## దర్గా నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/డిండి; డిండి మండల కేంద్రంలోని శ్రీ హజ్రత్ ఖాజా సయ్యద్‌పాషా యూసుఫోద్దీన్ దర్గా నూతన కమిటిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతులైన శ్రీ హజరత్ కాజా సయ్యద్ షా షర్ఫోద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన దర్గా కమిటి అధ్యక్షులుగా బాబా షర్ఫోద్దీన్, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్యతో పాటు మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం/వలిగొండ : మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన గంగాధరి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కాగా శనివారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి శ్రీనివాస్‌ను పరామర్శించి రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయనకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల పరిధిలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థికసాయం అందజేస్తున్న ఏజేఆర్ సేవల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు ఎద్దు, గేదె మృతి

ప్రజాపక్షం/మునుగోడు: మండలంలో శుక్రవారం రాత్రి వచ్చిన ఉరుముల మెరుపుల దాడికి పిడుగు పడి మండలంలోని రత్తిపల్లి గ్రామంలో నెల్లికంటి యాదమ్మ కు చెందిన ఎద్దు ,గేదె రెండు మృతి వాతపడ్డాయి. వాటి విలువ సుమారు 1,50,000 విలువ కలిగి ఉంటాయని బాధితురాలు యాదమ్మ తెలిపారు... ఒకేసారి రెండు గేదెలు మృతి చెందడంతో ఆ రైతు కన్నీరు మున్నీర్ గా విలపించారు.



# యువత బెట్టింగ్‌లకు పాల్పడొద్దు

### ఎస్పి శరత్ చంద్ర పవార్




ప్రజాపక్షం/చందంపేట; నల్గొండ జిల్లా చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిభిరాన్ని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మండలంలో పేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా మండలంలో మారుమూల గిరిజ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న వ్యాధులు, దీర్ఘకాల వ్యాధుల నివారణ చేసేందుకు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. యువత ఆన్‌లైన్ గేమ్‌ల పేరుతో మోస పోవద్దని బెట్టింగ్‌ల వైపు వెళ్ళి వారి జీవితాలు నష్టపోతున్నారని, కొందరు ప్రాణాలనే కొల్పోతున్నారని ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ గేమ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో గంజాయి, గుడుంబా వాటికి అలవాటు పడవద్దని, ఒక వేళ గ్రామాలలో గుడుంబా, గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందించాలని అలా టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా వైద్య శిభిరానికి ఇంత పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి మెగా వైద్య శిభిరాన్ని విజయవంతం చేసినందుకు ఏఎస్పి మౌనిక, డిండి సిఐ సురేష్, చందంపేట ఎస్ఐ సతీష్, పోలీస్ శాఖ వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఐఎన్‌టిఎస్ఒలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐఎన్‌టిఎస్ఓ పరీక్షల్లో జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శనివారం వివిధ విభాగాల్లో బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రైమరీ స్కూల్‌లో 4వ తరగతిలో సిహెచ్ భవిత మొదటి బహుమతి, 9వ తరగతికి చెందిన ఎ జాన్ పాల్ స్మార్ట్ వాచ్, మెరిట్ సర్టిఫికెట్, మూడవ బహుమతి 6వ తరగతికి చెందిన ఎం లాస్యా వైలెన్ హెస్టెల్ గోల్డ్ మెడల్, 4వ బహుమతి 7వ తరగతికి చెందిన వై సంతోష్ షోల్డర్ బ్యాక్, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు హైస్కూల్ విద్యార్థులు 33మంది, ప్రైమరీ స్కూల్‌కు చెందిన 45 మంది బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ శ్రీధర్ శ్రీ విద్య, డిజిఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, కోఆర్డీనేటర్ నాగేశ్వర్ రావు, హై స్కూల్ డీన్ విజయకృష్ణ, ఒలంపియాడ్ ఇన్‌చార్జి నరేష్ చారి, నళిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్, అంజన్‌కుమార్‌ల దిష్టిబొమ్మలను దహనం

ప్రజాపక్షం/వేములపల్లి: మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ల పై అనుచిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్,అంజని కుమార్ ల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పెదమాం భరత్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో ముద్దాయిగా ఉన్న నాయకులను కాపాడుటా కోసం కాంగ్రెస్ నాయకులను ఈడి ఆఫీసుల ముందు ధర్నా చేయడం సిగ్గుమాలిన చర్య అని, ఎటువంటి అవినీతికీ తావు లేకుండా గత 11 సంవత్సరాలుగా పనిచేస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై అడ్డగోలుగా నిందించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి పెదమాం ప్రసాద్, దళిత మోర్చా జిల్లా నాయకులు సోమయ్య, యువ మోర్చా నాయకులు మల్లికంటి రమేష్ నిమ్మనాగోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, బిజెపి నాయకులు కందాటి రమేష్ రెడ్డి మజ్జిగపు రామ్ రెడ్డి,పెదమాం వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, సతీష్, దుర్గ, ప్రదీప్, లింగరాజులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా యువతను చైతన్య పరుస్తున్న డివైఎఫ్ఐ పాత్ర



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : డ్రగ్స్ గంజాయికి, ఆన్లైన్ బెట్టింగులకు వ్యతిరేకంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్యా డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర అభినందనీయంగా ఉందని ఇలాంటి సైకిల్ యాత్రను మరిన్ని నిర్వహించాలని భువనగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి సంతోష్ కుమార్, డాక్టర్ ఎల్ల అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఎస్ఎఫ్ఐ గరల్స్ కన్వీనర్ కుకుట్ల శివాని అధ్యక్షతన జరిగిన యువ చైతన్య సైకిల్ యాత్ర సభలో వారు మాట్లాడారు. వీరితోపాటు యాత్రకు సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ యువతను చైతన్యం చేసే యాత్రలు రాజకీయ పార్టీలు తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాకోల సత్యం, మాజీ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, సైకిల్ యాత్ర బృంద దానికి నాయకత్వం వహిస్తున్న గడ్డం వెంకటేష్, పల్లె మధు కృష్ణ, కవిడే సురేష్, బండారు శ్రవణ్, దుబ్బాక జగన్, ఎండి సోహెల్, జోకు మహేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, శ్రీమాన్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్ పాల్గొన్నారు.



## ఏప్రిల్ 29న చలో కలెక్టరేట్

ప్రజాపక్షం/భువనగిరి : జిల్లా ప్రజా సమస్యల సాధనకై ఏప్రిల్ 29న ఛలో కలెక్టరెట్ నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ తెలిపారు. భువనగిరిలోని సుందరయ్య భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరిలోని సీపీఎం జిల్లా కార్యాలయం నుండి వందలాది మంది ప్రజలతో పాదయాత్రగా కలెక్టర్ కార్యాలయం చేరుకుంటాం అన్నారు. జిల్లా లో ప్రధాన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయ్ వాటిని పరిష్కరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ స్థాయి లో పరిష్కారం అయ్యే అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. అధికారులు స్పందించాలని లేదంటే పోరాటం తప్పదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, దాసరి పాండు, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ పాల్గొన్నారు.

## గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు



ప్రజా పక్షం/వేములపల్లి: మండలంలోని బుగ్గ బావి గూడెం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ గర్భిణీలు సరైన సమతుల ఆహారం తీసుకోవాలని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ మాత్రలు వేసుకోవాలని ప్రతి రోజు మధ్యాహ్నం 2గం,,లు విశ్రాంతి తీసుకోవాలని గవర్నమెంట్ ఆసుపత్రిలో డెలివరీ చేసుకోవాలని గర్భవతులకు తెలియజేసి సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. గర్భవతులు ప్రతిరోజు చిరుధాన్యాలు పప్పులు పాలు పండ్లు ఆకుకూరలు కూరగాయలు తీసుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శాంత ఎఎన్ఎం శైలజ, కవిత, అంగన్వాడీ టీచర్స్ రోజా, శశికళ ,సోమాచారి ఆశా వర్కర్ లక్ష్మి తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## పోషణ పక్షోత్సవాలు ప్రారంభం



ప్రజాపక్షం/బీబీనగర్ : మండలంలోని గూడూరు గ్రామంలో గల అంగన్వాడి సెంటర్లు ఒకటి రెండవ సెంటర్ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు భువనగిరి సిడిపిఒ ఎస్.శైలజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డ యొక్క పోషణ మొదటి 1000 రోజుల్లో తీసుకోవలసిన ఆహార పోషణ జాగ్రత్తలో పెరుగుదలకు దోహదపడతాయని తెలిపారు. ఈ పక్షోత్సవాలు ఈనెల 8 నుండి ప్రారంభమై 22న ముగుస్తాయని తెలిపారు. కొండమడుగు సెక్టార్ సూపర్వైజర్ కే.లలిత, అంగన్వాడీ టీచర్లు ఈ.రాధిక, కే.రాజ్యలక్ష్మి , ఏ.శ్యామల, పల్లె వెలుగు వైద్యాధికారిని డాక్టర్ మనిషా, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల సద్వినియోగం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: అంగన్‌వాడి కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సిడీపీవో మమత అన్నారు. శనివారం పట్టణం లోని గాంధీనగర్ అంగన్ వాడి కేంద్రంలో ప్రీస్కూల్ పూర్తిచేసుకున్న చిన్నారు తల్లిదండ్రులు కుర్చీలు, చాపలు, బెడ్‌షీట్, కుక్కర్, అన్నం, గిన్నెలు, చిన్నారులకు వాటర్ బాటిల్స్, పెన్సిల్, ఎరేజర్స్, పలకలు అంగన్‌వాడి టీచర్ నాగమణికి పంపిణి చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నజీమా బేగం, టీచర్ నాగమణి, జూనియర్ అసిస్టెంట రాములు, బీసీ కవిత, తల్లిదండ్రులు,చిన్నారులు పాల్గొన్నారు.

# ఘనంగా 'వన్ పర్ జీసస్' కార్యక్రమం



ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ : గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని ఈస్టర్ పండుగ సందర్భంగా యునైటెడ్ పాస్టర్స్ ఫల్లోషిప్ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి రన్ పర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎన్జి కళాశాల నుండి ప్రారంభమై హైదరాబాద్ రోడ్డు, చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ మీదుగా శివాజీ నగర్ సెంటర్, రామగిరి మిదుగ సాగింది. ఈ ర్యాలీలో వివిధ చర్చిల క్రైస్తవులు పాల్గొని క్రీస్తు పాటలు పాడుతూ క్రీస్తు యొక్క ప్రేమను చాటి చెబుతూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం యునైటెడ్ పాస్టర్స్ ఫలోషిప్ అధ్యక్షులు పాస్టర్ కత్తి దేవిడ్ రాజు ,చీఫ్ అడ్వైజర్ దాసరి ప్రీతి ప్రశాంత్ కుమార్ లు మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రభువైన ఏసుక్రీస్తు సిలువ త్యాగాన్ని గుర్తు చేస్తూ క్రైస్తవ సమాజాన్ని ఐక్యత చేయాలనే ఉద్దేశంతో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా యునైటెడ్ పాస్టర్ ఫలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో 150 చర్చిల నుండి దాదాపు 3500 మంది పాల్గొని క్రీస్తు యొక్క ప్రేమను చాటి చెప్పారని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పాస్టర్లకు,పోలీస్ సిబ్బందికి, క్రైస్తవ సంఘాలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ , పాస్టర్ ఫలోషిప్ గౌరవ అధ్యక్షులు యెషయా, కోశాధికారి పాస్టర్ రవి కుమార్, ఉపాధ్యక్షులు ఎస్.కె జాన్ బాబు , పి ఆర్ డేవిడ్, పాస్టర్లు,వెంకటయ్య,జాన్,ప్రభావతి, పాస్టర్ ప్రవీణ్ కుమార్, మధుసూదన్, పాస్టర్ విజయ్ కుమార్,బందెల డానియల్, ఎలీషా, సింగం శ్రీహరి, పుల్ల రాజ్ కుమార్,ఆర్ ఫిలిప్ రాజు,పేర్ల సాంసంగ్,జక్కయ్య,సిహెచ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ సన్నాహక సమావేశం

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అందాల పోటీలను రద్దు చేయాలి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టర్: హైద్రాబాద్‌లో మే నెలలో నిర్వహించే అందాల పోటీలను రద్దు చేయాలని పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. శనివారం అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఏఓ సుదర్శన్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ప్రపంచ 72వ అందాల పోటీలను హైద్రాబాద్‌లో నిర్వహించడాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, ఐద్వా నాయకురాలు సైదమ్మ, జ్యోత్స్న, లక్ష్మి, పావని, కల్పన, పద్మ, రేణుక, శ్రీదేవి, రేణుక పాల్గొన్నారు.



# భూభారతి చట్టంపై అవగాహన తప్పనిసరి



ప్రజాపక్షం/ ఎర్రవల్లి : భూభారతి చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శనివారం ఎర్రవల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టం పై, అందులోని అంశాల పై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , రైతుల భూముల పై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించడంతో పాటు, భూ సంబంధిత వివాదాలను పూర్తిగా నివారించేలా ప్రభుత్వం అనేక కీలక అంశాలను సమన్వయపరిచిన నూతన భూభారతి ఆర్.ఓ.ఆర్. చట్టాన్ని రూపొందించి అమలు చేస్తున్నదని తెలిపారు. ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఇప్పుడు"భూభారతి" అనే నూతన వ్యవస్థను అమలు చేస్తోందని తెలిపారు. ఈ చట్టంలో మొత్తం 23 సెక్షన్లు, 18 నిబంధనలు ఉండటం ద్వారా భూ పరిపాలన మరింత స్పష్టతతో, శాస్త్రీయంగా అమలవుతుందని వెల్లడించారు. భవిష్యత్ లో ప్రతి భూమికి ఆధార్ తరహాలో ప్రత్యేక గుర్తింపు కల్పించేలా , సర్వే ద్వారా కొలతలు, హద్దులు వంటి సమగ్ర వివరాలతో 'భూధార్' ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, పిఎసిఎస్ చైర్మన్ రంగ రెడ్డి, తాహసిల్దార్ నరేష్, రైతులు తదితరులు ఉన్నారు.

# భూ భారతి చట్టంతో రెవెన్యూ వ్యవస్థకు కొత్త జీవం




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రెవెన్యూ వ్యవస్థ చరిత్రలో భూ భారతి చట్టం ఒక నూతన అధ్యయమని పలువురు ప్రముఖులు స్పష్టం చేశారు. గ్రామీణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో భూ భారతి చట్టం, నూతన ఆర్‌వోఆర్ చట్టం, జిపివోల విధులు, బాధ్యతలు అవగాహన అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిటిపి ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, కె. వెంకటేశ్వరరావు, ఆదిరాజు సీతారామరాజు, సీనియర్ జర్నలిస్టు వనం నాగయ్య, విఆర్‌వోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మినర్సింహులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. తెలంగాణ ఉద్యోగ జేఏసి ఛైర్మన్ లచ్చిరెడ్డి వారి రాష్ట్ర బృందం గ్రామీణ రెవెన్యూ అధికారుల సంఘం సారధ్యంలో ప్రభుత్వ సూచనల మేరకు ప్రభుత్వం అండతో భూ భారతి చట్టాన్ని విజయవంతం చేద్దామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అండతో ఉద్యోగ జేఏసి ఛైర్మన్ లచ్చన్న సారధ్యంలో ముందడుగేస్తామని వారు తెలిపారు. భూ భారతి చట్టం నిబంధనల మేరకు నడుచుకుంటామని తెలిపారు. గత పాలనలో ఆత్మ గౌరవాన్ని చంపుకుని ప్రజా ప్రభుత్వం పాలనలో రెట్టింపు ఆత్మగౌరవంతో రెవెన్యూ శాఖలోకి వచ్చేందుకు పూర్వ విఆర్‌వోలు ఆనందంగా ఉన్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బోళ్ల శ్రీనివాస్, రాఘువేందర్, మహిళా నాయకులు తాటి ఇందిర, కె. కృష్ణవేణి, వసంత బాయి, పద్మ, శ్రీవాణి, శ్రీకాంత్, కె. శ్రీను, ఎస్‌కె జానిమియా, భాస్కర్, వజ్జా రామారావు, కిషోర్, బంక కృష్ణయ్య, వెంకన్న, శ్రీనివాస్, ఆయా ప్రాంతాలకు చెందిన విఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి వినయ్



ప్రజాపక్షం/మోతె: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన అక్కినపల్లి వినయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏప్రిల్ 18న జిల్లా కేంద్రంలో జరిగిన మహాసభలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని విస్మరిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ విద్యాసంస్థల బలోపేతానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ పాల్గొన్నారు.

## దోటి వెంకటేశంకు సన్మానం



ప్రజాపక్షం/చండూరు: చండూరు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ పెళ్లిరోజును పురస్కరించుకొని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం. టిడిపి మునుగోడు నియోజకవర్గ నాయకులు అబ్బనబోయిన అంజయ్య యాదవ్, గుండెబోయిన శ్రీనివాసులు, కర్నాటి వెంకటేశం, మామిళ్ళ కిరణ్ కుమార్, పనస సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో కెఎల్ఎన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో పట్టణంలోని జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశా కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ శనివారం తెలిపారు. వివిధ కేటగిరిలో కె.అభిరామ్ 3861వ ర్యాంకు, పి.రంగా 3967వ ర్యాంకుతోపాటు పదివేల లోపు ర్యాంకులను ఐదుగురు, అడ్వాన్స్‌కు సెలక్ట్ అయిన వారు 15 మంది ఉన్నారని అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు పీఎల్ఎన్.రెడ్డి, నరేందర్‌రెడ్డి, హనుమంతరెడ్డిలు అభినందించారు.

## దిష్టిబొమ్మ దహనం

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : భారత పధ్రాని నరేంద్ర మోదిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను బిజెపి మండల అధ్యక్షులు కొర్వి శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ , అంజన్‌కుమార్ యాదవ్‌ల దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.

## గద్వాల జిల్లాలో ఘోర ప్రమాదం

ప్రజాపక్షం/ఎర్రవల్లి: గద్వాల జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు స్పాట్ డెత్ అయ్యారు. హైదరాబాద్ నుండి నంద్యాలకు కారులో ధర్మారెడ్డి కుటుంబ సభ్యులు వెళ్తుండగా ఇటిక్యాల మండలంలో 44 వ జాతీయ రహదారిపై ప్రియదర్శి హోటల్ ముందు వారి కారు అదుపుతప్పి పడింది. కారులో మొత్తం ఆరుగురు ఉన్నారు. అందులో పుల్లారెడ్డి. లక్ష్మి సుబ్బమ్మ వీరిద్దరూ భార్యభర్తలు అక్కడికక్కడే మృతి చెందారూ, క్షతగాత్రులను హైవే అంబులెన్స్, 108 అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి కూడా తీవ్రంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. నంద్యాలలో ఓ ఫంక్షన్ నిమిత్తం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సభ్యులు తెలిపారు.

# భూ భారతితో రైతు భూమికి భద్రత

## రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** భూభారతి 2025 చట్టం రైతులకు భద్రత కల్పిస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని మంత్రి తెలిపారు. శనివారం భూ భారత చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించేందుకు గాను ధరూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ధరణి వల్ల ఎంత ఇబ్బంది. కలిగిందో రైతులకు తెలుసని దానికి దృష్టిలో ఉంచుకొని భూభారతి కొత్త చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో నాలుగు పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి భూభారత చట్టం అవగాహన కల్పించిచి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నమని తెలిపారు. సాదా బైనామాలతో పాటు ఇతర ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని తెలిపారు. పేర్లు, సర్వే నంబర్లు, ఎకరాలు తప్పు పడిన గతంలో కార్యాలయాలు చుట్టూ తిరిగిన పనులు కాలేదని, ప్రస్తుతం చట్టం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ఒక రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసిల్దార్ ఆర్టీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరంచుకోవచ్చు అని తెలిపారు. మే 1 నుండి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారుల వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు. ఎమ్మెల్యు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు 3500 ఇచ్చారని ఇంకా 1000 అదనంగా పెంచాలని కోరారు. పదవి శాశ్వతం కాదని అభివృద్ధి శాశ్వతమని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు మేలు జరుగుతుందని అన్నారు. గతంలో భూ సమస్య పరిష్కారానికి సివిల్ సమస్యలు ఉండేవని అలా కాకుండా నేరుగా తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ ద్వారా భూములను సమస్య పరిష్కరించుకొవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎకరాకు భూమికి భూదాన్ కార్డులు ఇస్తామని అన్నారు. సెక్షన్ 45678 ద్వారా ఆర్వోఆర అప్లై చేసుకున్న వారికి పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ జరుగుతాయని అన్నారు. సాదా బైనామాల రిజిస్ట్రేషన్లు ఈ చట్టం ద్వారా చేయవచ్చని తెలిపారు. వారసత్వం సక్సేషన్ సెక్షన్ 8 లో కోర్టు లోక్ అదాలత్ సమస్యల నుండి ఈ చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిసిసిబి చైర్మన్ విషువర్ధన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హన్మంతు, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాస రావు, తహసిల్దార్ భూపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో పోషణ్ అభియాన్



**ప్రజాపక్షం/చింతకాని :** ఆరోగ్యంగా ఉండాలంటే చిరు ధాన్యాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్ కమల ప్రియ సూచించారు. చింతకాని మండలం నాగులవంచ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్‌పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వారు పాల్గొని గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పలు సూచనలు చేశారు. బాలింతలు చిన్నారులు రక్తహీనత లోపం అధిగమించాలంటే సరైన పోషకాహారం తీసుకోవాలన్నారు. తహసీల్దార్ అనంతరాజు మాట్లాడుతూ సరైన పోషకాహారంలో అన్ని విటమిన్లు, లవణాలు, పిండిపదార్ధాలు, ప్రొటీన్లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. పిల్లలు గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసములు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. బేటీ బచావో బేటీనడవో పోస్టర్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో శివమ్మ, కోఆర్డినేటర్ కే బాబు, శ్రీనివాసరావు, వేణుమాధవ్, సీహెచ్‌వో పద్మావతి, సూపర్‌వైజర్ విజయ లక్ష్మి , అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శనివారం స్వామి వారికి ప్రత్యే పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మల ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతాలతో సర్వాంగ అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి నిత్య కళ్యాణంలో భాగంగా అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, సూపరిండెంట్ విజయకుమారి, సీనియర్ అసిస్టెంట్ సోమయ్య ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం...**

జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి, అధ్యక్షులు బొబ్బా కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్, ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి , సహాయ కార్యదర్శి చింతకిషోర్ కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, చొప్పవరపు శ్రీనివాసరావు, కాకుమాను లీలాకృష్ణ, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



## మంత్రి ఎదుటే ప్రోటోకాల్ రగడ

### సర్దిచెప్పిన ఎంపి మల్లు రవి, పోలీసులు

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో ప్రోటోకాల్ రగడ చోటుచేసుకుంది. ధరణి పోర్టల్ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదిక పైకి గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డిని ఆహ్వానించి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, జడ్పీ మాజీ చైర్మన్ సరితను పిలవకపోవడంతో ఆగ్రహించిన ఆమె వర్గీయులు, తిరుపతయ్య పార్టీకి కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు లేదని, పార్టీ కండువా కప్పుకోని వేదిక మీదకి వెళ్లాలని నినాదాలు చేశారు. దీంతో ఎంపీ మల్లు రవి కార్యకర్తలను బుజ్జగించే ప్రయత్నం చేయగా ప్రతిసారి మమ్మల్ని అవమానాలకు గురి చేస్తున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. నడిగడ్డ అభివృద్ధి ప్రదానం తప్ప రాజకీయాలు శాశ్వతం కాదని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తన ప్రసంగలో పేర్కొన్నారు. ఎట్టకేలకు పోలీసులు వారిని శాంతింప చేసే అక్కడి నుంచి పంపారు. సంపత్ కుమార్ సైతం అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో నడ్డిగడ్డ కాంగ్రెస్ లో మరోసారి వర్గవిభేదాలు మంత్రి పొంగులేటి పాల్గొన్న సమావేశం సాక్షిగా బయటపడ్డాయి.



## పదవి విరమణ పొందిన అటెండర్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/మానవపాడు :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామం ఈ గ్రామంలో ఉన్న జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ లో అటెండర్గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన టి.వెంకట్రాములు గ్రామ మాజీ నీటి సంఘం అధ్యక్షుడు అల్లంపూర్ చౌరస్తా స్వస్తిక్ హీరో షోరూమ్ మేనేజర్ లక్కిరెడ్డి కర్ణ సింహరెడ్డి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి కర్ణసింహరెడ్డి మాట్లాడుతూ స్కూల్ అటెండర్ అనేది చాలా విలువైన ఉద్యోగం ఒక చర్చిలో పాస్టర్ తమ దేవాలయాలను ఎంత పరిశుభ్రంగా ఉంచుతారో స్కూల్ అనే దేవాలయాన్ని కూడ అంత పరిశుభ్రంగా ఉంచలగలిగే ప్రాముఖ్యమైన వ్యక్తి మన పాఠశాల గ్రౌండ్ మైదానం క్లాస్ రూములు చెట్ల పెంపకం వివిధ రకాల స్థలాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఒక వైపు తాను ఆరోగ్యంగా ఉంటూ మరో వైపు ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ రోజు వరకు ఆరోగ్యంగా ఉంటున్నారు. అనడానికి గల కారణం మన బడిలో అటెండర్ గా ఉద్యోగం చేస్తున్న వ్యక్తే అని చెప్పోకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షుడు లక్కిరెడ్డి కర్ణసింహరెడ్డి ఎంపీడీవో భాస్కర్ ఎంఈఓ శివ ప్రసాద్ ఆర్టీసీ ఉద్యోగి వెంకటేశ్వర్ రెడ్డి సుగుణాకర్ రెడ్డి సామాజిక కార్యకర్త శాంతకుమార్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## పదవి వీరమణ అనిర్వచనీయం



**ప్రజాపక్షం/ఇల్లెందు:** పదవీ విరమణ అనిర్వచనీయమని శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాగాలతో వర్ధిల్లాలని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆకాంక్షించారు. మండల విద్యాశాఖాధికారి, పట్టణంలోని మెయిన్‌రోడ్ ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుమలగిరి వెంకటరామ నరసింహస్వామి పదవీవిరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యారంగంలో అనేకసంవత్సరాలు విశేషంగా కృషిచేసి విద్యారంగానికి తన సేవలు అందించి ఎందరో విద్యార్థులను జాతిగర్వించేలా ఉన్నతులుగా, ప్రతిభావంతులుగా తీర్చిదిద్ది పదవీవిరమణ పొందుతున్న తిరుమలగిరి వెంకటరామ నరసింహస్వామి దంపతులకు శాలువాతో సన్మానించి సత్కరించారు.

## జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విజయ కేతనం



**ప్రజాపక్షం/ఖమ్మం విద్యావిభాగం:** జాతీయ స్థాయిలో నేడు ప్రకటించిన ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ ప్రవేశపరీక్ష అయిన జేఈఈ మెయిన్స్ 2025 బిటెక్ పరీక్షా ఫలితాల్లో ఖమ్మం నగరంలోని శ్రీచైతన్య విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో ఆలిండియా ర్యాంకులను సాధించి ఉమ్మడి ఖమ్మంజిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచి విజయకేతనం ఎగురవేసినట్లు కళాశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్యలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మారుతున్న పరీక్షా విధానాలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విద్యా ప్రణాళికతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అత్యుత్తమ బోధనను అందిస్తూ వారిని ఎప్పటికప్పుడు సమీక్షించడం వల్లనే ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షల్లో ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులను సాధించగలుగుతున్నామన్నారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, మల్లెంపాటి శ్రీవిద్య, అకాడమిక్ డైరెక్టస్ బి. సాయిగీతిక, డిజిఎం సిహెచ్ చేతన్ మాథుర్, ఎగ్జిక్యూటీవ్ డీన్ ఎన్ఆర్ఎస్‌డి వర్మ, డీన్ జె. కృష్ణ, ఏజీఎంలు సిహెచ్ బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

## జోరుగా ఇసుక రవాణా...



**ప్రజాపక్షం/ఉండవెల్లిః** అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. రాత్రి పగలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణలోకి ప్రవేశించి రియల ఎస్టేట్ దందా వ్యాపారం కొనసాగిస్తుంది. టిప్పర్ల ద్వారా వేగంగా దూసుకుపోతూ ఇసుక రవాణా అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. పోలీసు రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో యదార్చంగా ఇసుక రవాణా నడుస్తుంది. రాత్రిపూట పోలీసులు పెట్రోలింగ్ చేసిన పరిశీలించిన దాఖలాలు లేవు అధికారుల కన్ను సేవలో ఇసుక రవాణా కొనసాగుతుందని విశ్వనీయ సమాచారం. ఇసుకకు బారి రిమాండు ఉండడంతో తెలంగాణలో అనుమతులు లేకపోవడం వలన టిప్పర్ల ద్వారా తుంగభద్ర నది నుంచి నింపుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఇసుక వ్యాపారం జోరుగా సాగుతుంది. తాసిల్దార్లు పరిశీలన చేయకపోవడం ఎస్సై పోలీసు సిబ్బంది తెలిసి కూడా పట్టించుకోకపోవడంతో పగలు రాత్రి భయం లేకుండా నడుస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.